# అభివృద్ధిని చూసి పల్లాను గెలిపించండి

- నాడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం
- బిందెడు నీళ్ల కోసం అల్లాడిన ప్రజలు
- నేడు గోదావరి జలాలతో పచ్చబడ్డ భూములు
- సీఎం కేసీఆర్ కృషితో జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి
- బచ్చన్నపేట రోడ్‌షోలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- హాజరైన బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి, జడ్పీ చైర్మన్ పాగాల





బచ్చన్నపేటలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

బచ్చన్నపేట, నవంబర్ 25 : 'పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి.. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి..' అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మితే రిస్క్ పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బచ్చన్నపేటలో బీఆర్‌ఎస్ నేతృత్వంలో వేలాది మంది ప్రజలతో నిర్వహించిన రోడ్‌షోలో పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొన్నదని, నాటి పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి పథకంలో ఆర్థిక సాయం వస్తున్నదా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జనగామలోని మాతాశిశు ఆసుపత్రిలో సకల వసతులు కల్పించామన్నారు. ఆనాడు నేనురాను బిడ్డో సర్కార్ దవాఖానాకు అని ప్రజలు అన్నారని.. నేడు నేను పోత బిడ్డో సర్కార్ దవాఖానాకు అనే పరిస్థితికి వచ్చిందని హరీశ్‌రావు వివరించారు. ఆసరా పథకంలో పింఛన్లు పెంచి వృద్ధులకు పెద్ద కొడుకు లెక్క కేసీఆర్ ఆదుకుంటున్నారని అన్నారు. రూ.2,016 నుంచి రూ.5 వేలకు పింఛన్ పెంచబోతున్నారని అన్నారు. బీడీ కార్మికులకు, చేనేత, గీత, వితంతువులు, బోదకాలు, ఎయిడ్స్‌వ్యాధిగ్రస్తులకు పింఛన్ అందిస్తున్నారని అన్నారు, ఆనాడు కైకిలి దొరుకని పరిస్థితి ఉండేదని, నేడు కైకిలోల్లు దొరుకుని స్థితికి రాష్ట్రం ఎదిగిందన్నారు. అంటే రైతు దర్జాగా బ్రతుకున్నారని అన్నారు. పది హెచ్‌పీ మోటర్లు పెడితే 3 గంటల్లో మూడెకరాల పొలాలు పారుతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అలా పారుతుందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ ఇచ్చే తెలంగాణలో కాంగ్రెస్ వాళ్లు 5 గంటలని, ఏడు గంటలని కర్ణాటక నుంచి వచ్చిన మంత్రి వచ్చి చెప్పడం సిగ్గు చేటన్నారు. ఐదెందుకు, మూడెందుకు. 24 గంటలు కరెంట్ ఇచ్చే కేసీఆర్ ఉండగా కాంగ్రెస్ ఎందుకని ఆయన పేర్కొన్నారు. రిస్క్‌లో పడుతాం, నమ్మితే నట్టేట మునిగనట్టే అన్నారు. కరెంటు కావాలంటే కారు గుర్తుకే ఓటెయ్యాలన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే సౌభాగ్యలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అందిస్తామన్నారు. తల్లి బాగుంటే ఇల్లు బాగుంటది, తెలంగాణ బాగుంటే దేశం బాగుంటదన్నారు. అందుకే మహిళలకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కేవలం రూ.400కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. తెల్లరేషన్ కార్డున్న వారికి వచ్చే నెల నుంచి సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు. పల్లాను గెలిపిస్తే ఇవన్నీ అందించడం జరుగుతుందన్నారు. ఐదు వేల పింఛన్ అంటే ఏడాదికి రూ.60 వేలు కదా, రైతుబంధు ఎకరానికి రూ.16 వేలు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. మనం ఎకరానికి రూ.16 వేలు ఇవ్వాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ఎమన్నదో తెలుసా ఎన్ని ఎకరాలు ఉండనీ రూ.15 వేలే అంటున్నదన్నారు. రైతుబంధు, రుణమాఫీ వద్దని ఎన్నికల అధికారులకు కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందని తెలిపారు. కానీ ఎన్నికల కమిషన్ రైతుబంధు ఇవ్వొచ్చని ఆదేశాలు ఇచ్చిందన్నారు. రేపు హాలీడేస్ అవ్వగానే మీ ఫోన్లలో టింగ్ టింగ్ మనీ రైతుబంధు మెసేజ్‌లు వస్తాయన్నారు. మంచి ప్రభుత్వాన్ని మనం గెలిపించు కోవాలన్నారు. కరోనాతో కొంత ఆర్థికంగా ఇబ్బందులు పడింది వాస్తవేమన్నారు. అయినా ప్రజల పక్షాన నిలిచి అందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. పంట నష్టపరిహారం కూడా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియ్యత్ ఉంటే బర్కత్ ఉంటదన్నారు. కారు గుర్తుపై ఓటేయాలని ప్రజలను హరీశ్‌రావు కోరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తోడుంటే అభివృద్ధికి చేయూతనిస్తామన్నారు. బచ్చన్నపేట అంటే నాకు ఎంతో అభిమానం.. అందుకే నేనుకూడా తోడుం టా.. పల్లాను మీరంతా ఆదరించాలన్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం కారోబార్లు తమ సమస్యలు పరిష్కరించాలని పల్లాను కోరగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, జనగామ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ శాసనమండలి చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పీచైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, ఆర్బీఎస్ మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్ చైర్మన్ రాధ, జాగృతి మాజీ మండల అధ్యక్షులు కావ్యశ్రీరెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జావీద్, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, రాజు, వెంకట్, స్వామి, గోవర్ధన్‌రెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారితో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ కృషితోనే ప్రగతి

- అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 25 : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ముదిరాజ్ కాలనీలో తన కూతుళ్లు డాక్టర్ కడియం కావ్య, దివ్య, రమ్యతోపాటు పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కడియం కూతుళ్లు విశ్వనాథపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. మీరు చేసిన అభివృద్ధి ఇంకా మా కాలనీలో కనిపిస్తున్నదని, మీరు గెలిస్తేనే మా కాలనీలు మరింత అభివృద్ధి చెందుతాయని కడియం శ్రీహరితో వివరించారు. కడియం ప్రచారంతో కాలనీల్లో పండుగ వాతావరణం కనిపించింది. పలువురిని వారి పేర్లతో కడియం శ్రీహరి పలకరించగా బీఆర్‌ఎస్ శ్రేణులు, స్థానికుల్లో జోష్ ఏర్పడింది. ఎప్పుడూ మీ వెంటే మేము ఉంటామని, మిమ్మల్ని భారీ మెజార్టితో గెలిపించుకుని మా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా కడియం శ్రీహరికి హామి ఇచ్చారు. ముదిరాజ్ కాలనీలో ప్రచారం అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ రాజవరం నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వరకు రిజర్వాయర్ కట్టను పర్యాటక కేంద్రంగా మారుస్తానని, రిజర్వాయర్‌లోని చెట్లను, ముళ్ల కంపను తొలగించేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ ముదిరాజులకు పెద్ద పీట వేశారని, వారు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు గాను ఉచితంగా చేపపిల్లలు, వలలు, ద్విచక్రవాహనాలు, ఫోర్ వీలర్ వాహనాలు అందించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తనను స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని కడియం శ్రీహరి కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, రాజేశ్ నాయక్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, గట్టు సుదర్శన్, సర్పంచ్ తాటికొండ సురేశ్, ఉప సర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీలు గుర్రం రాజు, రజాక్, గన్ను నర్సింహులు, మునిగల రాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మునిగల రాజు, కడియం యువసేన అధ్యక్షుడు జీడి ప్రసాద్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గట్టు రమేశ్, మాజీ ఎంపీటీసీలు గోనెల రాజయ్య, గోనెల ఉపేందర్, కుంభం కుమార్, ఊరడి లింగం, పొన్నం నాగరాజు, గట్టు మనోహర్, వార్డు సభ్యులు బొల్లు లక్ష్మి, నీలం సుజాత, జీడి రమేశ్, సున్నం యాదగిరి, గాదె శ్రీను, తాటికొండ వినయ్, మారపల్లి ప్రసాద్, అకారపు అశోక్, జింత జాకోబు, సింగపురం రవి, చింత జోసఫ్, మాతంగి వెంకన్న, పావని, గాదె అరుణ, హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కడియం కావ్య, రమ్య

# పార్టీలు మార్చే ఊసరవెల్లి 'కొమ్మూరి'

- స్వార్థం కోసం కండువాలు మార్చిండు
- ప్రతాప్‌రెడ్డిని చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నయ్
- అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా



జనగామ పట్టణంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో పల్లా

జనగామ, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తన వ్యక్తిగత స్వార్థం కోసం నాలుగు పార్టీలు మార్చిన ఊసరవెల్లి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి కథలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు సార్లు పార్టీ మార్చిన వ్యక్తి.. ఆయనను చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయని ఎద్దేవా చేశారు. 'తెలంగాణ పోరాటం చేసినప్పుడు చేర్యాల ప్రజలు అతడికి ఓట్లేస్తే వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయాడు.. డీల్ కుదరక మళ్లీ వైఎస్సార్సీపీ నుంచి బీఆర్‌ఎస్‌కు అక్కడ నుంచి బీజేపీకి.. అక్కడ నుంచి ఇప్పుడు కాంగ్రెస్.. అంటే ఒక్కో ఎన్నికప్పుడు ఒక్కో పార్టీ మారుతడు..ఇన్ని జెండాలు, పార్టీలు మార్చిన వ్యక్తికి ఓటేస్తే అభివృద్ధి జరుగుతుందా? ఆలోచించాలి..' అని అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని 5, 11, 12వ వార్డుల్లో కౌన్సిలర్లు దేవరాయి నాగరాజు, పాక రమ, గుర్రం భూలక్ష్మి ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుంచి పల్లాకు అపూర్వ స్వాగతం లభించింది. డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ ఆయనకు బ్రహ్మరథం పట్టారు. వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రత్యేక ప్రణాళిక ద్వారా వాటికి పరిష్కారం చూపు తానని హామీ ఇస్తూ పల్లా ముందుకు సాగారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జై కేసీఆర్, జై పల్లా..జై జై బీఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తించారు. కొత్తగా అమలు చేయబోయే మ్యానిఫెస్టో పథకాలను పల్లా వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని.. కేసీఆర్ సార్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. వీవర్స్‌కాలనీలో జరిగిన సభలో మాట్లాడుతూ రాష్టంలో 46 లక్షల పింఛన్లు ఇస్తున్నామని, గెలిచిన నెలలోనే పెండింగ్‌లో ఉన్న పింఛన్లను ఇప్పిస్తానని తెలిపారు. జనగామ నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకంలో 13 వేల ఇళ్లను కేసీఅర్ మంజూరు చేశారని, ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు వచ్చేలా చూస్తానన్నారు. దేశంలో చేనేతలను ఆదుకున్నది సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మాత్రమేనని, చేనేతకు చేయూత, చేనేత బీమా ద్వారా ఆర్థిక భరోసా, బతుకమ్మ చీరల ద్వారా చేనేతలకు ఉపాధి కల్పిస్తున్నామని, జనగామలో మినీ టెక్స్‌టైల్ పరిశ్రమ ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. వచ్చే ప్రభుత్వంలో వృద్ధుల పింఛన్లను రూ.3,016 చొప్పున అందిస్తామని దీనిని క్రమంగా రూ.5 వేలకు పెంచామన్నారు. ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మి కింద నెలకు రూ.3 వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, ప్రతి వార్డుకు మహిళా భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నేను ఇక్కడివాడినే.. ఇక్కడే ఉంటా.. ఇక్కడి ప్రజల సమస్యలు వింటానని పల్లా వివరించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థిని చేర్యాల ప్రజలు 2004లో గెలిపిస్తే ఆదివారం ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారని, పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా.. తనలాగే నేను కూడా అందుబాటులో ఉండనని ప్రతాప్‌రెడ్డి ప్రచారం చేస్తున్నామని మండిపడ్డారు. అభివృద్ధి అంటే ఏంటో నాకు తెలుసు.. కేవలం రోడ్డువేసి, లైట్లుపెడితే అభివృద్ధి కాదని..ఇక్కడి వనరులకు తగినట్లు పరిశ్రమలు తెచ్చి ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలన్నారు. పెద్ద సారు కేసీఆర్ దగ్గరకు పోతా.. పైసలు తెచ్చి పనులు చేస్తా అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఅర్ మూడోసారి సీఎం కావడం కోసం బీఆర్‌ఎస్‌కు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జల్లి సిద్ధయ్య, వార్డు నాయకులు నీల యాదగిరి, గుర్రం నాగరాజు, బిట్ల శంకర్, ధర్మపురి శ్రీనివాస్, మాజీద్ పాల్గొన్నారు.